

'ఆనం'తో నారాయణ భేటీ

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంత్రి పి. నారాయణ భేటీ అయ్యారు. శనివారం ఆనం నివాసానికి వెళ్లిన ఆయన వివిధ అంశాలపై చర్చించారు. మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు కుమార్తె దీపా వెంకట్ ఆనంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

మంత్రి ఆనం రామనారాయణని కలిసిన మంత్రి పి. నారాయణ

మెట్ట రైతుకు 'మద్దతు' కరువు..!

మెట్ట రైతులు అష్ట కష్టాలు పడి పండించిన పంటకు మద్దతు ధర లభించడం లేదు..జిల్లా వ్యాపితంగా లక్షలాది ఎకరాల్లో వరి సాగు చేశారు. మెట్ట ప్రాంతాలు పంట చేతికొచ్చింది. మిగిలిన ప్రాంతాల్లో పచ్చటి పైర్లతో కళకళలాడుతున్నాయి. మరో నెల రోజుల్లో లక్షల టన్నులు వరి ధాన్యం చేతికొస్తుంది. మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, వింజమూరు, కలిగి ప్రాంతాల్లో ఇప్పటికే చేతికొచ్చిన ఎర్ర జగిత్యాల (మసూరా) ధాన్యానికి మద్దతు ధర లభించడం లేదు. దళారులు, మిల్లర్లు ఇచ్చిందే రేటు,.. చెప్పిందే ధర..గా సాగుతోంది. ప్రభుత్వం ఆర్‌బికెల ద్వార ఒక్క గింజ కొనుగోలు చేయలేదు. గతంతో పోల్చుకుంటే సాగు ధరలు భారీగా పెరిగాయి.. ధాన్యం ధరలు మాత్రం భారీగా తగ్గాయి. రైతుకు ఎకరానికి నెలకి కేవలం రూ.1700 కూలీ వస్తుంది. ప్రభుత్వం ఓ వైపు సంపద సృష్టించాలని చెబుతున్నా రైతులు ఎంత కష్టపడ్డా సంపద కనిపించడం లేదు..

-దళారుల చేతిలో మసూర ధాన్యం
-సాగు కష్టం దక్కని వైనం
-ప్రభుత్వం మీన మేషాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మెట్ట ప్రాంత రైతులకు సంక్రాంతి చేదుగా కనిపిస్తోంది. పాడిపంటలతో, ధాన్యం రాశులతో కళకళలాడే పల్లెల్లో ఇప్పుడు పండించిన పంటకు మద్దతు ధర లేక, వరి సాగుకోసం పెట్టిన ఖర్చులకు కనీసం అసలు కూడా చేతికి అందడం లేదు. ఉదయగిరి, సీతారామపురం, మర్రిపాడు, వరికుంటపాడు, వింజమూరు, దుత్తలూరు వంటి ప్రాంతాల్లో ఈ ఏడాది ఎర్ర జగిద్యాల (మసూర) రకం భాగా సాగు చేశారు. ప్రతేడాది మంచి ధర వస్తుండడంతో ఈ ఏడాది దానిని రైతులు పెద్ద ఎత్తున సాగుచేశారు. ఈ మండలాల్లో కనీసం 10 వేల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు తెలుస్తోంది. సంక్రాంతి సమయానికి ధాన్యం అమ్మకాలు జరిగిన చేతికి డబ్బులు వస్తాయని భావించిన రైతుల ఆశలు కల్లాల్లోనే ఉన్నాయి. ప్రభుత్వం ప్రతేడాది ఆర్‌బికెలు, డిఆర్‌డిఎ, సివిల్‌సప్లయ్, ఎఫ్‌సిఐ ద్వార ధాన్యం కొనుగోలు చేసేది. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి అందుకు అనుగుణంగా కొనుగోలు చేసేవారు. వారం పది రోజుల్లో తమ ఖాతాల్లో నగదు జమ అయ్యేవి. రైతులు ప్రభుత్వం తమ ధాన్యం కొనుగోలు చేస్తుందని ఆశగా ఎదురుచూసేవారు. ఒక వేళ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోతే దళారులు, రూ.26,500 ఖర్చు చేస్తున్నారు. ఎకరా పొలం దుక్కిదున్నడానికి రూ.7000, నాట్లు వేయడానికి రూ.7000, డిఎపి బస్తా రూ.1700, యూరియా రెండు బస్తాలు రూ.700, స్ప్రేర్ మందు రూ.1000, కలుపునకు రూ.2500, వరి కోతకు రూ.3500 ఖర్చు చేస్తున్నారు. ఎకరానికి రూ.26,200 పెట్టుబడి పెడుతున్నారు. యంత్రాలు, లేదా కూలీలతో చేస్తున్నారు. నాలుగు నెలలకు పంట చేతికి వస్తుంది. మెట్ట ప్రాంతాల్లో బస్తాకు 75 కేజీలు ధాన్యం నింపుతున్నారు. గతేడాది బస్తా రూ.2300 నుంచి రూ. 2500 ధర పలికింది. ప్రస్తుతం బస్తా

కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

మిల్లర్లు కల్లాల్లో పడి తమకు ఇష్టం వచ్చిన ధరకు ధాన్యం కొనుగోలు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల నుంచి లెవీ బియ్యాన్ని జిల్లాలో కొనుగోలు చేయడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి రేషన్ షాపులు, హాస్టళ్లకు సరఫరా చేస్తుంది.

సాగు భారం..ధర శూన్యం..!

వరిసాగు రైతుకు రోజు రోజుకు భారంగా మారుతోంది. ప్రతీది భారీగా ధరలు పెరిగిపోతున్నాయి. పండించిన పంటకు మాత్రం మద్దతు ధర దక్కడం లేదు. ఎకరా సాగుచేయడానికి సుమారుగా రూ.1300 నుంచి రూ.1400 పలుకుతోంది. గతంలో ఎకరానికి 45 బస్తాలు దిగుబడి వస్తుంటే ప్రస్తుతం. 25 నుంచి 30 బస్తాలు మాత్రమే వస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం తెగుళ్లగా తెలుస్తోంది. గతంలో ఎకరానికి 4 పుట్లు వస్తుండగా, ఈ ఏడాది 2.5 పుట్లు మాత్రమే దిగుబడి వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. కూలీల రేట్లు, డీజిల్ ధరలు, పెరుగుదలతో పాటు, మద్దతు ధర లభించడం లేదు. ప్రభుత్వం ఆర్‌బికె కేంద్రాలు ఏర్పాటు చేసి, ధాన్యం కొనుగోలు చేయాలని, మద్దతు ధర లభించాలని రైతులు కోరుతున్నారు..

రాష్ట్ర మహాసభలు చరిత్రలో నిలిచిపోవాలి

వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి 'వీఎస్ఆర్'

మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి 'వీఎస్ఆర్'

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో జరగనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు చరిత్రలో నిలిచిపోయేలా జరగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన నగరంలోని రామచంద్రారెడ్డి భవన్‌లో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ పట్నంలో ప్రధాని పర్యటనకు పోలీసు భద్రత కల్పించడంలో బిజిబిజీ గడిపారన్నారు. తిరుపతిలో వెంకటేశ్వరస్వామిని, ఆయన దర్శనానికి వచ్చిన యాత్రికుల భద్రతను గాలికొదిలేసి విశాఖపట్టణంలో మోడీ స్వామికి సేవలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం పరుగులు తీసిందని విమర్శించారు. తిరుపతిలో యాత్రికుల తొక్కిసలాటలు జరిగి నలుగురు ప్రాణాలు కోల్పోవడంతోపాటు మరో 40 మంది గాయాలకు గురికావడం బాధాకరమన్నారు. ప్రభుత్వం రూ. 25 లక్షల పరిహారం ప్రకటించిందన్నారు. కోటి రూపాయలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన ప్రభుత్వ అసమర్థత వల్ల, చేతగాని తనం వల్లనే జరిగిందన్నారు. ఒక రోజు ముందుగానే యాత్రికులందరినీ ఒకే చోటుకు చేర్చి, రాత్రి అంతా నిలబెట్టి తొక్కిసలాటకు ప్రభుత్వం పరోక్షంగా కారణమైందన్నారు. పోలీసులు వంద మంది ఉన్నా ఏమి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోప్‌పార్టీలేదని, యాత్రికులను కట్టడి చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ గడిపేస్తున్నారన్నారు. ప్రజలు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఇంకా ప్రభుత్వం ఒకరికొకరు పోటీలు పడి మరీ క్షమాపణలు ప్రాధేయపడు తున్నారన్నారు. క్షమాపణలు చెప్పినంత మాత్రాన మరణించిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చ గలరా అని ప్రశ్నించారు. కేవలం పాతిక లక్షలు ఒక్కొక్క మృతుని కుటుంబానికి అందజేస్తే సరిపోదన్నారు. ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారంగా అందజేయాలన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా నివారించేందుకు టిటిడి బోర్డు చైర్మన్, సభ్యులు ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వేరే ప్రార్థనా మందిరాల వద్ద ఇటువంటి ఘటనలు చోటు చేసుకొని ఉంటే బీజేపీ, ఆర్ఎస్ఎస్ వారు పెద్ద ఎత్తున ఆందోళనలు చేసుండేవారని తెలిపారు. తిరుపతిలో జరిగిన ఘటనపై ఆర్ఎస్ఎస్, బిజెపి, విశ్వహిందూ పరిషత్ వారు ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మృతి చెందిన వారు, గాయపడిన వారు హిందువులు కాదా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వాలకు ఏమాత్రమూ బాధ్యత లేదా అని ప్రశ్నించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శనానికి యాత్రికులు తిరుపతికి రావాలని పిలుపునిచ్చి వచ్చిన వారికి భద్రత కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. సంక్రాంతికి ప్రజలు సంతోషంగా లేరన్నారు. ప్రతి దాని ప్రభుత్వాలు ప్రజలకు పండుగల సందర్భంగా అందజేస్తున్న కానుకలు ఏవీ అందజేయకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, లక్షల కోట్లు పెట్టుబడి వస్తున్నాయంటూ, లక్షల కోట్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయంటూ రాష్ట్ర ప్రజలను ప్రభుత్వాలు మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ప్రధాని విశాఖ వచ్చి 2 లక్షల 8 వేల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , మంత్రి వర్గ సభ్యులు ఒకరినొకరు పొగుడుకుంటూ ఊదరగొడుతున్నారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడకపోవడం దారుణమన్నారు. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ఈ ఏడాది పెంచలేదని ప్రకటించడం దారుణమన్నారు. శ్రామిక మహిళా నాయకురాలు డి.రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయకుండా నగదు కట్టించుకొని, తిరిగి వారి బ్యాంకు ఖాతాలో జమచేస్తామని చెప్పడం సమంజసంగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు విజయవంతం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, మూలి వెంగయ్య, ఎస్‌కె .రెహనాబేగం, ఎం.పుల్లయ్య, తుళ్లూరు గోపాల్, కె.అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మండల అధ్యక్షులుగా 'అనుమోలు'

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వలేటివా రిపాలెం మండల పార్టీ అధ్యక్షులుగా పోలినేనిపాలెం గ్రామానికి చెందిన అనుమోలు లక్ష్మీనరసింహను మండల పార్టీ అధ్యక్షులుగా నియమి తులయ్యారు. ఆయన గతంలో నెల్లూరు జిల్లా కందుకూరు వ్యవసాయ సలహా మండల సభ్యులుగా, వలేటి వారిపాలెం మండల రైతు నాయకుడిగా పనిచేసిన అనుభవం ఉంది. మండల పార్టీ అధ్యక్షులుగా నియమిం చినందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు కతజ్ఞతలు తెలిపారు.

అనుమోలు లక్ష్మీనరసింహం

పార్కుల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలో 24 పార్కులను అభివద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. శనివారం ఎసి సెంటర్లో మదీనా వాచ్ వారు అభివద్ధి చేస్తున్న పార్క్, వాటర్ ఫౌంటెన్ మంత్రి నారాయణ పరిశీలించారు. నగరంలో మరి కొన్ని ఫౌంటెన్లను అభివద్ధి చేయడానికి ముందుకు వచ్చిన మదీనా వాచ్ కంపెనీ ఇంతియాజ్ వారి కుమారులను మంత్రి అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకుని సక్సెస్ఫుల్ వ్యాపారులు కన్స్ట్రాక్టర్లు ముందుకు వచ్చి సేవా భావంతో పార్కు ల అభివద్ధికి సహకరించాలని మంత్రి కోరారు .అభివద్ధి చేస్తున్న పార్కులను ప్రైవేటు వారి సహకారంతో అభివద్ధి చేయనున్నట్లు మంత్రి చెప్పారు. కార్యక్రమంలో రంగ మయూర్ రెడ్డి, కార్పొరేటర్ ప్రశాంత్,విజయ భాస్కర్ రెడ్డి ,మదీనావాచ్ అధినేతలు పాల్గొన్నారు.

డివిజన్లలో మంత్రి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోనే అన్ని మున్సిపాలిటీల రూపురేఖలు మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం వేకువ జామున నగరంలో 47,48,50,51,52 డివిజన్లలో తోటబడి, పాత మున్సిపల్ ఆఫీస్ .కుక్కలగుంట.జలకన్య బొమ్మ, సంతపేట మార్కెట్ ప్రాంతాల్లో మంత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించి కార్మికుల అటెండెన్స్ తీసుకున్నారు. స్థానిక ప్రజల సమస్యల అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ చాలా ప్రధానమని, పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ వర్షాకాలానికి ముందే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మున్సి పాలిటీల్లో డీసిల్టింగ్ పనులు చేపట్టామని, దీని కోసం మున్సిపాలిటీలకు 50 కోట్లు నిధులు కేటాయించినట్లు చెప్పారు. మంత్రి వెంట అదనపు కమిషనర్ నందన్,మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య, ఇంతియాజ్,విజయ భాస్కర రెడ్డి,,కప్పిర శ్రీనివాసులు, అనురాధ,విజిత పలువురు ఉన్నారు.

మూర్ఛ వ్యాధి నివారణకు ఆధునిక చికిత్సలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో తొలిసారిగా మూర్ఛ వ్యాధి నివారణకు వినూత్న విధానంతో చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని వినూత్న విధానాన్ని విజయవంతం నిర్వహించామని న్యూరాలజీ వైద్యనిపుణులు డాక్టరు ఎన్ఎస్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ చికిత్సలకు సంబంధించిన వివరాలు మీడియాకు వివరించారు. వెంకటగిరి ప్రాంతానికి చెందిన పల్లవి(16) పుట్టుకతోనే మూర్ఛ వ్యాధితో బాధపడుతూ, చదువులో వెనుకబడి, తన తోటివారితో కలవలేక మానసికంగా బాధపడుతూ గత 12 సంవత్సరాలుగా అనేక హాస్పిటల్లను సంప్రదించి, వివిధ రకాల మందులు వాడినప్పటికీ సరైన వ్యాధి నిర్ధారణ, వ్యాధి తగ్గకపోవడంతో నారాయణ హాస్పిటల్లో లోని న్యూరాలజి విభాగంలో సంప్రదించడం జరిగిం దని తెలిపారు. ఆమెకు అవసరమైన ఫిట్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టరు ఎన్.ఎ. సాయికిరణ్ , నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఆర్. హరీష్ మాట్లాడారు. పూర్తి 9640100555 నంబరును సంప్రదించాలన్నారు. న్యూరో అనస్థిటిస్ట్ డాక్టరు అనిల్, నారాయణ హాస్పిటల్ ఏజీఎం. ఎ.సి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు

హోరా హోరీగా బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కోడూరుపాడు గ్రామంలో గ్రామంలో ఊళ్ళమ్మ తల్లి కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోడూరు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు ఎడ్ల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో కడప, గుంటూరు, కృష్ణా, తెలంగాణ జిల్లాల నుంచి ఎడ్లు పోటీలు పడ్డాయి. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు గిరిధర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా సంస్కతి సంప్రదాయాలకు ప్రతిభింబంగా ఈ ఎడ్ల పోటీల నిర్వహించడం అభినందనీయమన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉళ్లమ్మ కుంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతేడాది ముందు రోజు ఎడ్ల పందేలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారని కోడూరు కమలాకర్ రెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి పోటీలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ పోటీలో మొదటి బహుమతిని బోరెడ్డి కేశవరెడ్డి పెద్దకోటాల, సుంకి సురేందర్ రెడ్డి హుజుర్ నగర్ (సూర్యాపేట) ఒంగోలు జాతి ఎడ్లు మొదటి స్థానం పొంది లక్ష రూపాయల బహుమతిని కైవసం చేసుకున్నాయి. ఈ బహుమతిని కోడూరు రాజేష్ రెడ్డి సహకారంతో అందించారు. ఇక రెండవ బహుమతిని కుర్ర వెంకటేష్ యదవ్ (మైదుకూరు) టౌన్ కు చెందిన ఎడ్లు సాధించాయి వీరికి 80 వేల నగదు బహుమతిని అందజేశారు. మూడవ బహుమతిని పి ఆర్ పులగం తిషగ్నరెడ్డి జస్విత రెడ్డి, (కుంచనపల్లి ,గుంటూరు) సాధించి 60,000 బహుమతిని గెలుపొందారు.నాలుగవ బహుమతిని జి ఎస్ ఆర్ బుల్స్ గరికపాటి శ్రీధర్, పెద్దపులిపాక, కష్ణా జిల్లా సాధించి నలభై వేల బహుమతిని, ఐదవ బహుమతిని మర్తల చంద్ర ఓబుల్ రెడ్డి (చౌటపల్లె కడప) 20 వేలు,ఆరవ బహుమతిని.మార్థల చంద్ర ఓబుల్ రెడ్డి 10,000 ఎడ్ల జత కైవసం చేసుకున్నాయి. ఏడవ బహుమతిని 6000 రూపాయలను వైపిఆర్ బుల్స్ ఏల్పల ప్రసన్న రెడ్డి నాదర్గల్ రంగారెడ్డి జిల్లా సాధించింది. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఈ బహుమతులను అందజేశారు.

బహుమతి అందజేస్తున్న గిరిధర్‌రెడ్డి

'ప్రకాశం'లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి -కందుకూరు : ప్రకాశం ఇంజిరింగ్ కళాశాలలో సంక్రాంతి వేడుకలు ప్రారంభ మమయ్యాయి. కళాశాల సిబ్బందికి రామయ్య కుటుంబం ఆధ్వర్యంలో వస్త్రాల పంపిణీ నిర్వహించారు. రామయ్య మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సిబ్బందిని గౌరవించడం తమ కుటుంబ సంప్రదాయంగా వస్తుందన్నారు. కాలేజీ అభివద్ధి, ప్రగతికి సిబ్బంది అంకితభావం ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. సిబ్బందే తమ సంస్థకు అతిపెద్ద ఆస్తి అని రామయ్య పేర్కొన్నారు. టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ కాలేజీ సిబ్బందిని కుటుంబ సభ్యులుగా చూసే విధంగా మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తుందని చెప్పారు. సిబ్బందికి ఆరోగ్య బీమా, సుకన్య సమద్ధి యోజన వంటి సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రిన్సిపాల్ డా. సి.హెచ్.రవి కుమార్ గారు మాట్లాడుతూ, ప్రకాశం మేనేజ్‌మెంట్ ఉద్యోగుల వత్తి అవసరాలతో పాటు వ్యక్తిగత అవసరాలను కూడా తీర్చుతున్నదని. అలాంటి మేనేజ్మెంట్ సిబ్బందికి వరం అన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డి డీఎన్ డా.ఎం.లక్ష్మణరావు,వైస్ ప్రిన్సిపాల్ హరి బాబు, బోధన, భోతనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని చేవూరులో సాయి పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో ఆకట్టుకున్నారు.సంక్రాంతి విశిష్టతను తెలుపుతూ సాంస్కతిక కార్యక్ర మాలను ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు.పండుగ విశిష్టతను కరస్పాండెంట్ కొండప నాయుడు, డైరెక్టర్ షేక్ యాసిన్ బాషా, టీచర్లు పిల్లలకు వివరించారు. డైరెక్టర్ షేక్ యాసిన్ బాషా మాట్లాడారు.

సిబ్బందికి వస్త్రాలు పంపిణీ చేస్తున్న కంచర్ల రామయ్య

గుడ్లూరులో..

సుబ్బమ్మ మృతి తీరని లోటు : ఇంటూరి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని కొండసముద్రం, కందుకూరు పరిసర ప్రాంతాలలో షావుకారు సుబ్బమ్మగా అందరికీ సుపరిచితులైన ఇంటూరి సుబ్బమ్మ శుక్రవారం రాత్రి వయోభారంతో మతిచెందారు. సుబ్బమ్మ మతి సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం కొండసముద్రం గ్రామానికి వచ్చి సుబ్బమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ తనతోపాటు ఇక్కడ ఉన్న ఎంతోమందికి కొండసముద్రం గ్రామం అన్న వెంటనే షావుకారు సుబ్బమ్మ గుర్తుకు వస్తుందన్నారు. ఆమె మతి టిడిపికి, ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అన్నారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సన్నిహితుడు గుర్రం మాల్యాద్రికి షావుకారు సుబ్బమ్మ స్వయానా అమ్మమ్మ. ఈ నేపథ్యంలో ఎంఎల్ఎ ఇంటూరితో పాటు గుర్రం మల్యాద్రి, కందుకూరుకు చెందిన పలువురు టిడిపి నాయకులు సుబ్బమ్మ కు నివాళులర్పించారు. సుబ్బమ్మ కుమా రుడు, గ్రామ టిడిపి నాయకులు ఇంటూరి ఆదిశేషయ్య, కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ ఇంటూరి పరామర్శించారు. కొండస ముద్రంలో షావుకారు సుబ్బమ్మకు అంత్యక్రియలు నిర్వహి ంచారు. కొండసముద్రం గ్రామ టిడిపి అధ్యక్షులు ఘట్టమనేని సుబ్బారావు, టిడిపి నాయకులు ఉన్నం సురేష్ బాబు, మన్నం చిరంజీవి, మండల తెలుగు రైతు అధ్య క్షులు తాట°కొండ రమణయ్య, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం ఉన్నారు.

సుబ్బమ్మ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న 'ఇంటూరి'

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు పట్టణంలోని 2వ వార్డు లో ఉర్దూ స్కూల్ నుంచి ఉప్పుచెరువు మెయిన్ రోడ్డు వరకు రూ. 19.50 లక్షలతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. గత దశాబ్ద కాలంగా కాలనీలో బురదమయంగా ఉండటంతో ఆ రోడ్డులో నూతన సీసీ రోడ్డు నిర్మించాలని ఉన్నతా ధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజలు అర్జీలు రూపంలో సమర్పించారు. గత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటూరి నాగేశ్వరరావు తాము అధికారంలోకి రాగానే సి.సి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని హామిచ్చారు. ఆ మేరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం స్థానికులు ఎంఎల్ఎకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎస్. ఎస్ ట్యాంక్ వద్ద గల స్విమ్మింగ్ పూల్‌ను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గారు పునః ప్రారంభించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కందుకూరు నియోజకవర్గం లో అభివద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. వైసిపి హయాంలో కందుకూరు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మున్సిపల్ కమిషనర్ కె అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ నాగూర్, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, ఉన్న వీరాస్వామి, కూనం నరేంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, గడ్డం మాల కొండయ్య, పువ్వాడి కోటయ్య, చుండూరి శ్రీను, సవిడిబోయిన వెంకటకష్ణ ఉన్నారు.

'బీద' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర జన్మదిన వేడుకలను ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శవివారం ఆపార్టీ జిల్లా కార్యాలయంలోనూ వేడుకలు జరిగాయి. రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, పత్తిబాబు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో రాపూరు రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో బీద కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమాలలో జిల్లా వ్యాప్తంగా టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వెంకటేశ్వర్లురెడ్డి ఆకాంక్షించారు.

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో శనివారం 2025 పోలీసు డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌పి జి.కృష్ణకాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎం .ప్రసాద్‌రావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ డైరీ రూపొం దించడంలో సహ కరించిన, అనుమతులు ఇచ్చిన ఎస్‌పికి, పోలీసు అధి కారులకు అభినందనలు తెలిపారు. ఎస్‌పి జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ డైరీలో ఉన్న సమాచారం ప్రతి ఒక్కరికి ఉపయోగప డుతుందన్నారు. నగర, రూరల్ డిఎస్‌పిలు, ఎస్‌బి , నగరం, రూరల్ , ఆత్మకూరు, ఏఆర్, మహిళా పోలీసుల అసోసియేషన్ సభ్యులు, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్

ఘనంగా సింహపురి స్కూల్ వార్షికోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

టిపి గూడూరు మండలం, పేడూరు గ్రామంలోని సింహపురి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షి కోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. స్కూల్ 4వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బిగ్ బాస్ సీజన్-8 విన్నర్, బుల్లితెర (టెలివిజన్) నటులు నిఖిల్ మలియాకల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమై ఆహ్లాదకరమైన వాతావరణంలో, సువిశాలమైన ప్రాంగణంలో స్కూల్ నిర్వహించడం అభినందనీ యమన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం స్కూల్ చైర్మన్ శివ కుమార్ చూపుతున్న శ్రద్ధను అఖిల్ అభినందించారు. స్కూల్ నిర్వహి స్తున్న కార్యక్రమాలను నిఖిల్ కొనియాడారు. విద్యార్థులు మంచి నడ వడికతో, విద్యలో, క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు, ముఖ్యంగా సిం హపురి ఇంటర్నేషనల్ స్కూల్‌కు, భారతదేశానికి అంతర్జాతీయ స్థా యిలో గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు చిన్నతనం నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, అలాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని స్పష్టం చేశారు. విద్య తో పాటు చిన్నారుల తల్లిదండ్రులు క్రీడలలో కూడా పాల్గొనేలా ప్రోత్స హించాలని, చిన్నారుల ప్రతిభను ముందే గుర్తించాలన్నారు. ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక ప్రదర్శనలు సమాజానికి సందేశం అందించేవిగా అందరినీ అలరించాయి. వేడు కలకు హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల సాధిస్తున్న ప్రగతి, అందు కోసం ప్రత్యేక శ్రద్ధ కనుబరుస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినం దించారు. అంతకు ముందు పాఠశాల యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన పలు సాం స్కతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు గ్రామంలో కంచి వెంకటసుబ్బయ్య స్మారక క్రికెట్ టోర్నమెంటు పోటీలను శనివారం విశ్రాంత ఎంఇఒ జొన్నా సత్యనారాయణ రిబ్బన్ కట్ చేయగా, నిష్ బిట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత పడచల నాగేశ్వరరావు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా క్రీడాపోటీలు నిర్వహించడం మంచి సంప్రదాయమనీ, క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని, క్రీడల వల్ల మానవ సంబంధాలు బలోపేతం అవుతాయని, క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తితో ఆడి టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కలిశెట్టి వెంకటరమణయ్య, దువ్వూరు జయదేవ్, ఇరుకుమారి మురళి, యలగాల వెంకటేశ్వర్లు, బత్తలపల్లి రోశిరెడ్డి, ఇందూరు నరసారెడ్డి, కోట విజయభాస్కర్ రెడ్డి, కలిశెట్టి రాజేంద్ర కుమార్, నాగరాజు, జొన్నా రాగదీప్, మురళీ కృష్ణమాచార్యులు, వెంకట రాయులు, శేషయ్య, చిన్న కొండయ్య, రత్నయ్య, కర్యావుల శ్రీనివాసులు, కూరాకు క్రిష్ణయ్య, శైలేంద్ర, సుమన్, మహమ్మద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

లీగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని కరటంపాడు మజారా సాతానుపల్లి గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, ప్రముఖ న్యాయవాది నందా ఓబులేసు తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా సాతానుపల్లి ప్రీమియర్ లీగ్ పోటీలను పునుగుంట సునీల్, దివానపు నరసింహారావు, నీళ్లతోటి కిరణ్, పేరం రవి, హరి, నరేష్, రేవతి, కరటంపాడు – సాతానుపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, వారికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. క్రీడాపోటీల్లో 30 జట్లు పాల్గొన్నాయని, విజేతలకు రూ.50వేలు, రన్నరప్‌కు రూ.25వేలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌టిడి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జ్యోతిగిరి, ఉత్తరకాలువ వైస్‌చైర్మన్ పునుగుంట ధనుంజయ, నాయకులు మైలు దొరస్వామి, దావా రవి, పునుగుంట జగదీష్, జ్యోతి పెంచలరావు, జ్యోతి విజయచంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు శనివారం ఆత్మకూరు పట్టణంలో వడ్డెర ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1846 సంవత్సరంలో తిరుగుబాటుకు ముందు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని పోరాడిన మొదటి వ్యక్తి వడ్డే ఓబన్న అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించేలా చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో వడ్డెర ఉద్యోగస్తులు చల్లా మాధవ, చల్లా సుధాకర్, మల్లి సుధాకర్, వల్లెపు వెంకటేశ్వర్లు, కోటకొండ విజయ్ కుమార్, చల్లా మాల్యాద్రి, ఇర్ల మాధవ, ఇర్ల మౌళి, వల్లెపు దొరబాబు, హరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగార్జున రెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల్లో కోడి పందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూదం ఆడుతున్నట్లు ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ విద్యారమ, పశుసంవర్ధక శాఖ జెడి రమేష్ నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఇ అశోక్ కుమార్, డిఇ ఏడుకొండలు, ఎంపిటిసి సుశీల, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : సంక్రాంతి పండుగ వేళ కోడి పందేలు నిషేధించిన కోర్టు, అక్రమ మద్యం అమ్మకాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బుజ్జి నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోగోలు మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. తమ ఫోన్ నెంబర్ కావలి డి.ఎస్.పి. 9440796333, కావలి రూరల్ సిఐ పాపారావు 9440796334, ఎస్ఐ బోజ్జానాయక్ 9440796338 సమాచారం అందించాలని తెలియజేశారు.

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడొద్దు..

ప్రజాశక్తి-కోవూరు : ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడొద్దని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు విజయభారతి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఆమె ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు సైతం సక్రమంగా లేక పోవడం, పారిశుధ్య పరిస్థితి అధ్వాన్నంగా ఉండడంపై ఈ విధంగా ఉంటే ప్రజల ఆరోగ్య పరిస్థితి ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఆమెవెంట ఎపిసిఐడివ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, సిడిపిఒ లక్ష్మీదేవి, తహశీల్దార్ నిర్మలానందబాబా, శ్రీహరిరెడ్డి, ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు ఉన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-వింజమూరు : వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, ఇతర కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారికి జీవనోపాధి కల్పించు నిమిత్తం 43మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందజేయడానికి 16వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపిడిఒ నరేష్ కుమారి తెలిపారు. పూర్తి సమాచారం కోసం మండల కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని శకునాలపల్లి పంచాయతీలో పారిశుధ్య పనులు సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి షేక్ కరిముల్లా శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం ఇఒపిఆర్‌డి కరిముల్లా మాట్లాడుతూ సర్పంచ్ సూచనల మేరకు సిబ్బందితో పారిశుధ్య పనులను మెరుగు పరిచినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి రోడ్లు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లించి డ్రైనేజీల్లో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలను తొలగించి విద్యుత్ దీపాల కొరత లేకుండా చేశామన్నారు. అనంతరం గ్రామస్తులు సంక్రాంతి పండుగల సందర్భంగా పారిశుధ్య పనులు చేపట్టడంపై సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లురెడ్డికి, కరిముల్లాకు అభినందనలు తెలియజేశారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : తోటపల్లిగూడూరు మండల టిడిపి అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి పితృ వియోగం కలిగింది. సురేష్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి (90) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటరెడ్డిని చికిత్స కోసం కుటుంబ సభ్యులు చెన్నైలోని ఓ ప్రముఖ హాస్పిటల్‌లో చేర్పించారు. వెంకటరెడ్డి ఆరోగ్యం విషమించడంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం వరికుంటపాడులోని సన్నారెడ్డి సురేష్ రెడ్డిని, కుటుంబాన్ని పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేందర్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కోమారు శ్రీనివాసులు, నెల్లిరెడ్డి, వరిగొండ చినబాబు రెడ్డి, మండల కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, తదితరులున్నారు.

ప్రజావ్యతిరేక పాలనను ప్రశ్నించాలి

ప్రజాశక్తి-కావలి

ప్రజాస్వామ్య దేశమని చెబుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారం చేపట్టిన ప్రభుత్వాలు సాగిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలు ప్రశ్నించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రమాదేవి పిలుపునిచ్చారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరు నగరంలో జరగబోతున్న సందర్భంగా సిపిఎం కార్యాలయంలో పసుపులేటి పెంచలయ్య అధ్యక్షతన మతోన్మాద ప్రమాదంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రమాదేవి పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశమని చెప్పి, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి వచ్చిన పార్టీలు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని, ఇది దేశానికి ప్రమాదకరమైన విషయమన్నారు. ప్రశ్నించిన వారిపై నిర్బంధాలు ప్రయోగిస్తున్నారన్నారు. ప్రజలు ప్రశ్నించకుండా మతాల పేరుతో ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నాయని, అధికారాన్ని చలాయిస్తున్నాయన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్ ఈ రెండు మతాల మధ్య, కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రమాదకరమైన విధానాలకు రాష్ట్రంలో ఉన్న టిడిపి, జనసేన, వైసిపిలు ప్రశ్నించకుండా తమ మద్దతును ఇస్తున్నాయన్నారు. ఇది విచారకరమైన విషయమని, రాష్ట్రంలో ప్రధానమైన విశాఖ స్టీల్ ప్లాంటును కేంద్రంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలని చూస్తుంటే, రాష్ట్రంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీలు మాట్లాడకపోవడం ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తున్నాయన్నారు. బిజెపి పరిపాలనలో ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయడమే వారి పని అని తీవ్రంగా విమర్శించారు. దేశప్రయోజనాలు కాపాడేందుకు అన్నిరంగాల ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఎం అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్ర 27వ మహాసభలు ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరు నగరంలో జరుగుతాయని, ఈ మహాసభలకు ప్రజలు అన్ని విధాల తోడ్పడి మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.మాల్యాద్రి, రావి మాల్యాద్రి, తుమ్మల వెంకయ్య, చల్లా నరహరి, కె.మాధవరావు, వై.కృష్ణ మోహన్, జి.మధుసూదన్ రావు, కె.హరినారపరెడ్డి, ఉపాధ్యాయులు హయ్యూల్ హయ్యుమ్, తురక శీనయ్య, మంద మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

రమేష్ రెడ్డి సేవలు మర్చిపోలేం.. : వేమిరెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : గుణపాటి రమేష్ రెడ్డి గ్రామానికి చేసిన పనులు చరిత్రలో నిలిచిపోతాయని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొత్తూరు, ఇందుకూరుపేట, జంగంవాని దొరువు గ్రామాలలో శ్మశాన వాటికల అభివృద్ధి పనులను ఎంఎల్‌ఎ ప్రశాంతి రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని ధనికులు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఇటీవల కాలంలో చదువుకుని బయట ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేవారు తమ సొంత గ్రామాలకు సేవ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో 60 నుండి 70 వేలమంది దూర ప్రాంతాలనుండి వచ్చి ఓట్లు సొంత ఖర్చులు వెచ్చించి ఓట్లు వేశారని అన్నారు. శ్మశాన వాటికల అభివృద్ధి పనులకు తోడ్పడిన గుణపాటి రమేష్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ దాదాపు రూ.80 లక్షలు వెచ్చించి ఇందుకూరుపేట, గమళ్లపాలెంలో శ్మశాన వాటికలను అభివృద్ధి పరిచిన గునుపాటి రమేష్ రెడ్డిని అభినందించారు. కోవూరు నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఆనందంతో పండుగను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి చెంచు కిషోర్‌బాబు, రమేష్ నాయుడు, దాసరి విజయ్ కుమార్, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మైనార్టీ నేత ఇంతియాజ్, గుడి హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం..

ప్రజాశక్తి-కావలి

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయానికి సంబంధించిన 79 విద్యుత్ కనెక్షన్లకు ట్రాన్స్ఫారమ్ స్విచ్‌ను ఆన్ చేశారు. రూ.60 లక్షలతో ఎస్‌సి, ఎస్‌టి, బిసి కాలనీల్లో నిర్మించనున్న సిసిరోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. గౌరవరం సచివాలయంను, ఆరోగ్య కేంద్రంను, రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల గౌరవరం గ్రామస్తుల కల ఈరోజు నెరవేరిందన్నారు. పొలం ఉన్నా, పండించుకునే శక్తి ఉన్నా, డీజిల్ పెట్టి మోటార్ల ద్వారా నీటిని పొలాలకు పంపించే దుస్థితి ఉండేదన్నారు. రైతుబిడ్డగా నేడు విద్యుత్ కనెక్షన్లను ప్రారంభించి, అందించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. వెలుగులు నింపే విద్యుత్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, తామున్నామన్న భరోసా ప్రజలకు కల్పించాలని కోరారు. పిల్లి వాగు, చిప్పలేరు ఆధునీకరణ కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని, అన్నీ అనుకూలిస్తే జూన్ నాటికి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల అన్ని అవసరాలు తీరుస్తామని తెలిపారు. రాజకీయంగా గౌరవాన్ని తెచ్చిన గ్రామం గౌరవరం అని తెలిపారు. ఈ గ్రామంతో అనుబంధం ఉందని అందుకే దత్తత తీసుకున్నట్లు తెలిపారు. మీ ఇంటి బిడ్డ పోటీ చేసిన విధంగా తనను ఆదరించి గెలిపించినందుకు అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. సోమశిల జలాలు పుష్కలంగా గౌరవరానికి తీసుకొస్తానన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్, ఎంపిడిఒ శ్రీదేవి, రూరల్ సిఐ రాజేశ్వరరావు, పంచాయతీరాజ్ సిబ్బంది, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, సర్పంచ్ దేవరపల్లి రాధిక, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

కావలి ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నివాసంలో శనివారం కావలి నియోజకవర్గ ప్రజాశక్తి 2025 క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎ. మాట్లాడుతూ ఎంతో సాంప్రదాయ బద్ధంగా ఉన్న ఈ క్యాలెండరును ప్రజాశక్తి యాజమాన్యం రూపొందించిందన్నారు. పేద, బడుగు, బలహీన, కార్మిక, కర్షక, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం అండగా నిలిచే నిజాయితీగల పత్రిక 'ప్రజాశక్తి' అని కొనియాడారు. కార్యక్రమంలో కావలి విలేకరి కె.నారాయణ, స్వేచ్ఛ పత్రిక విలేకరి ఉరిటి గోవిందు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు సింగంశెట్టి పద్మావతి శ్రీదేవి, సోమశిల ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, దామా మాల్యాద్రి నాయుడు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశ్రమలతోనే సమగ్రాభివృద్ధి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రానున్న భారీ పరిశ్రమలతో నెల్లూరు జిల్లా రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని దామరమడుగు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథులుగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని రాచర్లపాడులో కిసాన్‌సెజ్‌లో రూ.2లక్షల వేలకోట్లతో సెమీ కండక్టర్ పరిశ్రమలతో పాటు మరో రూ.2వేల కోట్లతో లిథియం ఐకాన్ బ్యాటరీ ఇతనాల్ మ్యానుఫ్యాక్చరీ తయారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయన్నారు. రామాయ పట్నం వద్ద రూ.95 వేల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ రానుందన్నారు. వీటివల్ల దాదాపు 40వేల మందికి ఉపాధి లభించనుందన్నారు. అనంతరం ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కుల నిర్మూలన, మహిళా సాధికారత కోసం రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ చేసిన కృషి ఫలితంగానే వార్డుస్థాయి నుంచి రాష్ట్రపతి పదవుల స్థాయి వరకు మహిళలు, దళితులు దక్కించుకోగలుగుతున్నారన్నారు. గ్రామంలో రేషన్ బియ్యం లబ్ధిదారులకు సరఫరా సక్రమంగా లేకపోవడంపై తన దృష్టికి రాగా ఈ విషయంపై పౌర సరఫరా అధికారులతో మాట్లాడామన్నారు. లబ్ధిదారులకు సరిపడా రేషన్ బియ్యాన్ని సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. దామరమడుగు, పాటూరు గ్రామాల మధ్య కోవూరు కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలియజేశారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి, ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, బుచ్చి టౌన్ అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలో వైఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు సందర్భంగా శనివారం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలో భాగంగా పెన్నాడెల్టా ఉపాధ్యక్షుడు వేద గిరిధర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసి టిడిపి యువత అభిమానులు పెద్దఎత్తున రక్తదానం చేశారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు పంచి అన్నదానం చేశారు. కార్యక్రమంలో బండి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమనేత బీద రవిచంద్ర ఎంత ఎదిగినా ఒదిగుండే వారని కార్యకర్తల సంక్షేమం కోసం పని చేసేవారన్నారు. ఏ ఇబ్బంది వచ్చినా.. ఏ కష్టం కలిగినా.. వెంటనే స్పందించి కార్యకర్తల సంక్షేమాన్ని వారి ఇబ్బందులను పరిష్కరించడానికి ముందుంటాడని తెలియజేశారు. కార్యక్రమంలో దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, బీద గిరిధర్, బండి శ్రీనివాసులు, అరగల రమణయ్య, ఉటు శ్రీకాంత్, తోట శ్రీహరి, తోట శ్రీనివాసులు, బిట్రగుంట చైతన్య, రామిసేట్టి కృష్ణ చైతన్య, కావలి జగన్, ఇందుకూరు హరికృష్ణ, రాజేంద్ర, రుద్రయ్య నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని టిడిపి కార్యాలయంలో శనివారం టిడిపి సీనియర్ నాయకులు బీద రవిచంద్ర జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి లక్కాకుల మాధవరావు, సీనియర్ నాయకులు కాంట్రా రఘురాం నాయుడు, ఎల్.సుధీర్ బాబు, చిలకపాడు వెంకటేశ్వర్లు, భాస్కర్, వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాటతప్పిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎన్నికల హామీలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారి కుటుంబాలకు అండగా నిలుస్తామన్న ఇచ్చి, మాట తప్పారని ఎపి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొండ కింద గ్రామాల్లో రోడ్డు ఎక్కిన వరి రైతులను వరిని పరిశీలించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తిగా వస్తుందని మెట్టప్రాంత రైతులు వారి కుటుంబ జీవనాన్ని నడపడానికి ప్రయివేటు వడ్డీలకు విపరీతంగా పెట్టుబడులు పెట్టి కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు రేటు ధర లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నో ఆశలతో పండించిన పంట చేతికి వచ్చినప్పుడు ప్రభుత్వం కనీస మద్దతు ధర ఇవ్వకపోవడం బాధకారమన్నారు. గత సంవత్సరం రూ.2,300 నుండి రూ.2,500 వరకు 75 కేజీలు బస్తా అమ్ముడు పోయాయని ఇప్పుడు దళారులతో రూ.1200 నుండి రూ.1400 వరకు దోచుకొని పోతున్నారని వాపోయారు. పండుగ మాసంలో రైతులు గగ్గోలు పెడుతున్నారని ప్రస్తుత రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ మార్కెట్ ద్వారా ప్రభుత్వం పంటలను కొనుగోలు చేయకపోగా ఈ పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో ఆవేదన చెందుతున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధరను కల్పించి వెంటనే రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ మార్కెట్ ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ధేశించిన ధరలు ప్రకారం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నష్టపోయిన రైతులను ఆదుకోని రైతులపక్షాన ప్రభుత్వం నిలబడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ టూర్‌లో అదాని స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అదానీ ఫౌండేషన్ సిఎస్ఆర్‌లో భాగంగా ఉత్తన్ ఆధ్వర్యంలో కృష్ణపట్నం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 48 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం గండికోట, బెలం గుహలు, యాగంటి ప్రాంతాలను సందర్శించి ఆదివారం కృష్ణపట్నం చేరుకున్నారు. సందర్శన లోని ప్రాంతాల గురించి పాఠశాల హెచ్‌ఎం సరళ విద్యార్థులకు ఆయా ప్రాంతాల వైజ్ఞానిక సాంస్కృతిక చరిత్రను వివరించారు. విద్యార్థులు ఎడ్యుకేషన్ వరకు అదాని ఫౌండేషన్ తో పాటు అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ శాఖ సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. ఎడ్యుకేషన్ టూర్‌కు విద్యార్థుల కోసం అదానీ ఫౌండేషన్ ఉత్తన్ ఎడ్యుకేషన్ టూర్‌ను నిర్వహించారు.

'అంబేద్కర్' క్యాలెండర్ ఆవిష్కరణ అభినందనీయం

ప్రజాశక్తి-కావలి

అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరించడం తన అదృష్టమని కావలి డిఎస్‌పి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం డిఎస్‌పి కార్యాలయంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో రూపొందించిన "అంబేద్కర్ క్యాలెండర్"ను డిఎస్‌పి ఆవిష్కరించారు. అంబేద్కర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరుపై మహోత్తరమైన క్యాలెండర్ రూపొందించి ప్రజలకు అందించడం, క్యాలెండర్‌ను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సీనియర్ లాయర్ వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతి సంఘటనకు సంబంధించి క్యాలెండర్‌ను రూపొందించి లక్ష్యాలను తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి, టూటౌన్ సిఐ గిరిబాబు, సి పాపారావు, టిడిపి నాయకులు మేడికొండ సుకుమార్, లాయర్ ఆర్.ప్రసన్నకుమార్, యానాది సంఘం జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, గిరిజన నాయకులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరించి ఆయన ఆశయాల కోసం పోరాడాలని తెలిపారు.

20న పారా క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు జిల్లా పారా క్రీడల కమిటీ ఆధ్వర్యంలో 20వ తేదీన సోమవారం ఉదయం 9 గంటలకు నెల్లూరులో ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగే జిల్లాస్థాయి పారా క్రీడల పోటీలకు దివ్యాంగ పారా క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొనాలని జిల్లా పారా క్రీడల కమిటీ అధ్యక్షులు టిసి మాల్యాద్రి నాయుడు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులను, జనవరి 30వ తేదీ గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన క్రీడల పాలసీలో దివ్యాంగ పారా క్రీడాకారులకు మంచి అవకాశాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని జమ్మవరం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కొత్తగా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులు, గోశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జమ్మవరం గ్రామంలో రూ.15 లక్షల నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు, రూ.5లక్షలతో గోకులం పథకం ద్వారా పశువుల పెంపకం పథకాన్ని, రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధుల నుండి కూడా తమ సొంత అకౌంట్లకు మార్చుకున్న ఘనత గత ప్రభుత్వానిదని ఆ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల నుండి తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు తీవ్ర నష్టం చేసి వాలంటీర్ల భవిష్యత్తును నాశనం చేసిందని, ఇప్పుడు వాలంటీర్లు లేకపోయినా సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు ప్రతినెలా 1వ తేదీన పెన్షన్ ఇంటింటికి సక్రమంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా రూ.150 కోట్లతో సిమెంట్ రోడ్లను, అదేవిధంగా మన ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.10 కోట్లతో సిసి రోడ్డు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఆనం కుమార్తె కైవల్యా రెడ్డి, జెడ్‌పి సిఇఒ విద్యారమ, పశుసంవర్ధక శాఖ జెడి రమేష్ నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఇ అశోక్ కుమార్, డిఇ ఏడుకొండలు, ఎంపిటిసి సుశీల, తాళ్లూరి గిరి నాయుడు, కాటంరెడ్డి నరసింహారెడ్డి, రవీంద్రా రెడ్డి, అబ్బూరి రమేష్ నాయుడు, సర్పంచ్ గంగపట్ల దొరసానమ్మ, జిలాని భాషా, మాజీ ఎంపిటిసి షబ్బీర్ భాషా, జమ్మవరం టిడిపి నాయకులు పైడి శ్రీనివాసులు నాయుడు, తహశీల్దారు శ్రీరామకృష్ణ, ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి, ఇఒపిఆర్‌డి రమేష్, వెలుగు ఎపిఎం సతీష్, ఎపిఒ సునీల్‌కుమార్, హౌసింగ్ఎఇ వివేక్, తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటలపోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని సీతారాం ఏచూరి క్రీడాప్రాంగణంలో (గవర్నమెంట్ హైస్కూల్ ఆత్మకూరు) 12, 13, 14, 15 వరకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహిస్తామని పట్టణ కమిటీ ప్రకటనలో తెలిపారు. యువత విజయవంతం చేయాలన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-దుత్తలూరు : స్థానిక జెడ్‌పి పాఠశాలలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధినేత నర్రావుల పుల్లారెడ్డి తెలిపారు. మండల ప్రజలు రక్తదాతలుగా వచ్చి ప్రాణదాతలు కమ్మని పిలుపునిచ్చారు.

సంక్రాంతి వేళ..జ్వరాల పీడ..

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు

సంక్రాంతి వేళ జిల్లాలో పలుచోట్ల జ్వరాల బారిన పడి ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పారిశుధ్యం అధ్వానంగా ఉంది. దానికి తోడు చెత్తకుప్పలు, సైడ్ కాలువల్లో మురుగు తీయడం లేదు. దాంతో దోమలు విజృంభించడంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగరంలోని వస్త్ర దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. మూడు రోజుల పండుగ సందర్భంగా చిన్న, పెద్దా, కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న జంట అత్తవారి ఇళ్లకు వచ్చిన సమయంలో సాంప్రదాయ పద్ధతుల్లో నూతన వస్త్రాలు బహుకరించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో రెడీమేడ్ షాపులు, వస్త్ర దుకాణాలతోపాటు నగరంలోని సండే మార్కెట్ జనసముద్రాన్ని తలపిస్తుంది. అసలే ఇరుకైన రోడ్లు కారణంగా ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులకు గురవుతుండగా, పండగల కారణంగా షాపింగ్ చేసే వారితో నగరంలోని ప్రధాన రహదారులన్నీ ప్రజలతో నిండిపోతున్నాయి. ఇదిలా ఉంటే వాతావరణంలో సంభవిస్తున్న పెనుమార్పుల కారణంగా ప్రతి ఇంటిలో జ్వర పీడితులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరందరూ చికిత్సల నిమిత్తం వైద్యశాలకు క్యూ కడుతున్నారు. పండుగ నెలలో విపరీతమైన మంచు కురుస్తుంది. ఈ మంచుకు తోడు చిన్నపాటి వర్షపు జల్లులు తోడు కావడంతో ప్రజలు చలితో గజగజ వణుకుతున్నారు. నగరంలో ఇటీవల పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన పోలీసు కానిస్టేబుల్స్ ఎంపికల్లో దేహదారుఢ్య పరీక్షల్లో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎంపికలు చేయడం ఉన్నతాధికారుల నుంచి జిల్లా అధికారులు ప్రశంసలు కురిపించారు. సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు ఫిబ్రవరి నెలలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న తరుణంలో ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం శాఖా సభ్యులు ప్రచార కార్యక్రమంలో నిమగ్నమైపోయారు. ఈ మహాసభలు నిర్వహించేందుకు కార్మిక, కర్షక వర్గాలను చైతన్యం చేసేందుకు సదస్సులు సైతం నిర్వహిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి పండుగ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాల సందర్శనకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో టిడిపి నాయకులు ఎండ్లపందేలు నిర్వహించి జిల్లా ప్రాముఖ్యతను రాష్ట్రవ్యాప్తంగా చాటారు. నూతన వైరస్ ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం స్పందించింది. ఈ స్పందనలో భాగంగా జిజిహెచ్‌లో 10 పడకల విభాగాన్ని ఏర్పాటు చేశారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
O.S NO 346 / 2022

Manchu.Sudhakar ...**Plaintiff**

V.S

1.Manchu.Vijayamma and another ...**Defendant**

To Defendants

1.Manchu.Vijayamma, Wife of Sudhakar D.No 25-2-579, Savithri Nagar Nellore town, SPSR Nellore Dist.
2.Ganipineni.Silpa, Wife of Kishore, D.No 25-2-579, Savithri Nagar, Nellore town, SPSR Nellore Dt.

Whereas the plaintiff filed the suit against you for declaration of title declaring him as absolute owner of the plaint schedule property and direct you to deliver the vacant possession of the plaint schedule property to the plaintiff within the time specified by the Hon'ble court and if you are not complied the orders of the Hon'ble court, the plaintiff may be permitted to done the same under due process of law. As such you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 6th day of February 2025 at 10-30 a.m to answer the claim and as the day fixed for your appearance is appointed for the final disposal of the suit, you must be prepared to produce on that day all the witness upon whose evidence and all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence

S.GANGI REDDY, M.A,B.L
Advocate for the plaintiff
Cell No : 9440658156

In the Court of the Principal Senior Civil Judge: Nellore
I.P.No. 69 / 2024

Leburu Mallikarjuna
S/o **Venkaiah,** Residing at Chinthopu (Village), T.P.Gudur (Mandal), SPSR Nellore (District)
- Petitioner/Debtor

Vs

1. Chittiboina Penchalaiah
2. Gudluri Suman
3. Gandavaram Anil Kumar
4. Pakam Vijayalakshmi
5. Srinivasulu Reddy
6. Varadha Sridhar
7. Chithaluri Sadhasivam
8. Ganesham Venkateswara Reddy
9. Sudhakar Reddy @ Suji Reddy
10. Rajasekhar
11. T.Prasad
12. Nakkala Janardhan
13. Kavalreddy Rangareddy

- Respondents / Creditors

జనరల్ నోటీసు

పై నెంబరున పిటీషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఐ.పి.నెం.69/2024ను దాఖలు చేసియున్నందున, సదరు ఐ.పి.పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల **తే23-01-2025దిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా యిందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

పి.హరిబాబు, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటీషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **9441443117**